## తాడూరిని పరామర్శించిన పల్లా వెంకట్‌రెడ్డి, ఉజ్జిని రత్నాకర్‌రావు



ప్రజాపక్షం/చౌటుప్పల్ : మండలంలోని తూప్రాన్ పేటలో గత కొన్ని రోజుల క్రితం మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి చనిపోయిన విషయం తెలిసిన సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఉజ్జిని రత్నాకర్ రావు లు ఎంపీపీ నీ ఆయన నివాసంలో కలిసి పరామర్శించి బుచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, ఐచ్చనగొని గాలయ్య, మాజీ సర్పంచ్ పొట్ట సత్యం, విప్లవ్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 16 మార్చి , 2026 | పేజీలు : 04


# గత రబీ సన్నాలకు బోనస్... ఏ 'మాయేనో'...

### ఏడాది గడిచినా గత రబీకి రాని బోనస్...
### సన్నాల సాగు అంటేనే భయపడుతున్న రైతులు
### పేరుకుపోయిన కోట్ల రూపాయలు
### ఆందోళనలో రైతన్నలు




ప్రజాపక్షం/ హాలియా: సన్నాలు సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ రూపేనా క్వింటాలుకు రూ.500 ఇస్తుంది. ఈ బోనస్ రైతులకు అదనపు ఆదాయం రావడంతో తెలంగాణలోని ఎక్కువ మంది రైతులు సన్న ధాన్యాన్ని సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా గత రబీలో ఎక్కువమంది రైతులు సన్నరకం ధాన్యం సాగు చేయాలని పిలుపు ఇవ్వడంతో పెద్ద మొత్తంలో సన్నాల సాగు పెరిగింది. 2024/25 సంవత్సరం రబీ సీజన్లో భారీ ఎత్తున రైతులు సన్నరకం దాన్యం సాగు చేశారు. సన్నాలు సాగుచేసిన రైతులకు బోనస్ వస్తుందనే నమ్మకంతో పాటు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే సన్నాలను సాగు చేయాలంటూ పిలుపు ఇవ్వడంతో ఈ సాగు పెద్ద మొత్తంలో పెరిగింది. రైతులు సాగుచేసిన సన్న రకం ధాన్యానికి బోనస్ వస్తుందని ఆశతో ఉన్న రైతులకు ఏడాది గడిచిన ఆ బోనస్ ఇవ్వకపోవడంతో పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు. ఒక్క నల్గొండ జిల్లానే తీసుకుంటేనే గత ఏడాది రబీ సీజన్లో సివిల్ సప్లై ఆధ్వర్యంలో 3344 రైతుల నుంచి 21939.400 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. దీని విలువ రూ.62.9 కోట్లు కాగా దీనికి బోనస్ 10.97 కోట్ల మీద రావాల్సి ఉంది. ఒక నల్గొండ జిల్లాలోని సుమారు 11 కోట్ల రూపాయలు విలువచేసే బోనస్ రైతులకు రావాలంటే రాష్ట్ర మొత్తంలో ఉన్న రైతులకు బోనస్ ఎంత పెద్ద మొత్తంలో పేరుకుపోయిందో స్పష్టమవుతుంది. ఆరుగాలను శ్రమించి పండించిన పంటకు బోనస్ రూపంలో లాభం వస్తుంది అనుకున్న రైతులకు బోనస్ రాకపోవడంతో అప్పులనే మిగిల్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యం సాగుచేసిన రైతుకు ఒక క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించింది. దీంతో రైతులు దిగుబడి తగ్గిన బోనస్ రూపేనా తమకు గిట్టుబాటు అవుతుందని ఆశించి పెద్ద మొత్తంలో వీటిని సాగు చేశారు. ఎన్నో వ్యయప్రాయసలకోర్చి సన్నాలు సాగు చేసిన రైతులకు ఆశించిన దిగుబడి రాకపోగా గత ఏడాది ఆకాలంగా కురిసిన వర్షాలతో రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారు. అయినా సన్నాలకు బోనస్ వస్తుందని నమ్ముకొని సాగుచేసిన రైతులకు బోనస్ రాకపోగా దానికోసం ఆరబోసిన ధాన్యం తూకం తగ్గి మరింత నష్టాన్ని మిగిల్చింది. బోనస్ కోసం సన్నారకం దాన్యం సాగుచేసిన రైతులకు ఒక ఎకరాకు సుమారు పదివేల రూపాయల నష్టం మిగిల్చిందంటే నమ్మశక్యం కాదేమో. ఉదాహరణకు 100 క్వింటాళ్ల సన్న రకం దాన్యం దిగుబడి వచ్చిన రైతులు దీనికి బోనస్ రావాలంటే ధాన్యాన్ని ఆరబోసుకోవాలి. ఇలా ఆరబోసిన 100 క్వింటాళ్ల ధాన్యం వారం రోజులు ఎండిన తర్వాత తూకం వేస్తే వచ్చేది 88 క్వింటాళ్ల ధాన్యం మాత్రమే. అంటే 100 క్వింటాలకు 12 క్వింటాల తరుగు పోతుంది. అయితే ధాన్యం పచ్చిగా ఉన్నప్పుడే రైతు మిల్లర్లకు అమ్ముకుంటే సన్నరకం దాన్యం క్వింటాలుకు రూ. 2400 వరకు ధర వచ్చింది. కానీ రైతు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బోనస్ కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆరబోస్తే వచ్చేది రూ.2800 మాత్రమే. 100 క్వింటా ళ్ల ధాన్యం 18 శాతం తేమ రావాలంటే ఆరు రోజులు ధాన్యాన్ని ఆరబోయాల్సిందే. ఈ క్రమంలో క్వింటాలుకు 12 కేజీల తరుగు పోగా కూలీల ఖర్చు క్వింటాలుకు రూ.300 వరకు వస్తుంది. అంటే ఒక క్వింటాలుకు బోనస్ కోసం రైతు నష్టపోయేది రూ.588 ఇటు బోనస్ రాక అటు తరుగుపోయి సరాసరిన క్వింటాలుకు వేయి రూపాయల వరకు రైతులు నష్టపోతున్నారు. 100 క్వింటాళ్లు నేరుగా బహిరంగ మార్కెట్లో అమ్ముకొనే రైతుకు రూ. 2,40,000 వచ్చేవి. కానీ బోనస్ కోసం రైతులు దాన్ని మారిపోసుకుంటే 100 క్వింటాలకు 12 క్వింటాలు తరుగుపోను తేమ కోసం వీటిని ఆరబోసుకునేందుకు మరొక ఇరవై ఐదు వేల రూపాయలు ఖర్చు అదనంగా పోగొట్టుకుంటున్నారు. అంటే రాష్ట్ర ప్రభుత్వానికి 100 క్వింటాళ్ల ధాన్యం అమ్ముకున్న రైతుకు బోనస్ 50 వేల రూపాయలు రాకపోగా ఆరబోసిన ధాన్యం వలన రూ.28వేలు నష్టపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గతేడాది డిసెంబర్లో రబీలో సన్నరకం ధాన్యం అమ్ముకున్న రైతులకు కూడా బోనస్ ఇస్తామని చెప్పి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు దాని ఊసే ఎత్తకపోవడం తో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్ కు బోనస్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది రబీలో సన్న రకం ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించిన రైతులకు బోనస్ ఇవ్వాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు బోనస్ ఇచ్చే విషయమై ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



## సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని 36వ వార్డు కాంగ్రెస్ నేత అబ్దుల్లా ఆధ్వర్యంలో రాత్రి మెయిన్ బజార్‌లో గల మస్జీద్ ఏ సారాయే మీర్ ఆలంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్ విందు అన్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, గుడిపాటి నవీన్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కోడిరెక్క ఇంద్రకుమార్, కౌన్సిలర్లు ఆదోతు అశోక్, ఫారూఖ్, ఇమ్రాన్, అయూబ్, జర్నలిస్టులు ఖాజా హమీదొద్దిన్, ఎండి.అస్లాం, నజీమ్, నాయకులు దేశిడి శేఖర్‌రెడ్డి, సలీం, సమీఖాద్రి, వాహీద్, జహంగీర్‌అలీ, ముజీబ్, ఆరీఫ్‌అలీ, కరీం, జాని, ఖాదర్, మోహిద్, షాదుల్లా, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుతో ప్రేమాభిమానాలు,ఐక్యత



ప్రజాపక్షం/ నకిరేకల్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని,వారి అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇలాంటి ఇఫ్తార్ విందుల ద్వారా ప్రజల మధ్య ప్రేమాభిమానాలు,ఐక్యత మరింత పెంపొందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజితశ్రీనివాస్,మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి పాల్గొన్నారు.

## కవులకు, కళాకారులకు ఎక్కడ గౌరవం లభిస్తుందో అక్కడ సమాజం సుభిక్షం




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కవులన్నా, కళాకారులన్నా వారి పట్ల గౌరవ మర్యాదలను ఇస్తారో అక్కడ సమాజం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని, సిరిసంపదలు, శుభాలు వర్ధిల్లుతాయని త్యాగరాయ జిల్లా పరిషత్ గౌరవ అధ్యక్షుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పుల్లాభట్ల వెంకటరామశర్మ అన్నారు. పట్టణంలోని మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో ఏడవ రోజు ఆదివారం జాతీయస్థాయి పద్యనాటక, సాంఘీక నాటక పోటీలు, నృత్యాలను ఆయన డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సీఐటీయూ నాయకులు డాక్టర్ పందిరి రవీందర్, కేవీఎం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్‌తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. రౌతు అప్పలనాయుడు కల్చరల్ ట్రస్ట్ గ్రామం పెద్దమేరంగి పార్వతీపురం మన్యం జిల్లా వారు నటించిన 'యమ తీర్పు' సాంఘీక నాటికను ప్రదర్శించారు. నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అతిథులచే శాలువాలతో సన్మానించి ప్రోత్సాహక బహుమతులు, షీల్డ్‌లు అందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ల రామచంద్రరావు, అధ్యక్షుడు రామావతారం పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ



ప్రజాపక్షం/మోటకొండూరు: మోటకొండూరు మండలంలోని కాటేపల్లిలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా ను కాటేపల్లి గ్రామంలోని ముస్లిం కుటుంబాలు ఎండి రహీం, చాంద్ పాషా, జలీల్, మైబు ల కు సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్ అందజేస్తూ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి

**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని బోడబండ్లగూడెంకు వచ్చిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి గ్రామ సర్పంచ్ కాంపల్లి ఉమ శ్రీనివాస్ వినతిపంత్రం పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సమర్పించారు. 1995 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పేదల కోసం సర్వే నంబర్ 234లో సుమారు 500 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఉమ్మడి గ్రామ పంచాయితీ విభళాపురం గ్రామ పంచాయితీకి అప్పగించగా నేటికి పంపకం జరగలేదన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. 75 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, ఉపసర్పంచ్ శైలేందర్ రావు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఐషర్ ట్రాక్టర్ రైతులకు ఎంతో ఉపయోగం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఐషర్ ట్రాక్టర్ రైతులకు ఎంతో ఉపయోగమని వంశీ ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు, ఐషర్ ట్రాక్టర్ డీలర్ మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త మార్కెట్ సమీపంలో నూతన ఐషర్ ట్రాక్టర్ షోరూమ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తక్కువ డీజిల్, ఆదాయం ఎక్కువగా ఉండే ఈ ట్రాక్టర్లు రైతులకు ఎంతో ఉపయోగమన్నారు. ఈ ట్రాక్టర్లు రైతులకు తక్కువ ఆదాయంతో లభిస్తాయని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ట్రాక్టర్లు తీసుకున్న తర్వాత ఎటువంటి ఇబ్బందులు ఉన్నా నా సొంత నిర్ణయంతో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రఫీ, చిన్న లింగయ్య యాదవ్, కుశలవరెడ్డి, హరీష్, పద్మ, మౌనిక, ఖలీమ్ పాల్గొన్నారు.

## విదేశాంగ విధానంలో మోదీ ప్రభుత్వం వైఫల్యం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** విదేశాంగ విధానంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కెజి రామచందర్, టియూసిఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె సూర్యం, ఎస్ఎల్ పద్మ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరుగుతున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులలో వారు మాట్లాడుతూ భారత ప్రజల ప్రయోజనాలకు కాకుండా తను ఊడిగం చేసే కంపెనీలకు ఏజెంటుగా మోడీ ప్రభుత్వం విదేశాంగ విధానం ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో నాయకులు ఎం నరేందర్, రాజన్న, రామయ్య, అన్వేష్, వెంకటేశ్, ముత్తెన్న పాల్గొన్నారు.



## యుద్ధాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి



**ప్రజాపక్షం/కోదాడ :** పెట్రోల్ నిల్వలను దోచుకునేందుకు అమెరికా ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్‌పై చేస్తున్న యుద్ధాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కోదాడలోని ఎంఎస్ కళాశాల ప్రాంగణంలో అమెరికా ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్‌పై జరుపుతున్న సంయుక్త దాడి నేపథ్యం, భారతదేశ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరాన్‌లో అణు ఆయుధాలు తయారు చేస్తున్నారనే అభియోగంతో దాడిచేసి అకారణంగా పాఠశాలలు, ఆసుపత్రులపై దాడి చేసి పసిపిల్లలను, సాధారణ ప్రజలను చంపటం దుర్మార్గమన్నారు. రెండు దేశాల దాడుల ఫలితంగా ఇరాన్ హోర్మోజ్ జలసంధిని మూసివేయడం జరిగిందన్నారు. దీంతో భారతదేశంతో సహా అన్ని దేశాలలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా యుద్ధం కొనసాగితే మన దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి రామనర్సయ్య, కౌన్సిలర్ మామిడి రామారావు, నాయకులు షేక్ నయం, పొనుగోటి కోటయ్య, పాకనాటి రాఘవరెడ్డి, జెఆర్‌కె మూర్తి, ఉదయగిరి, అంజయ్య, నారపరాజు హరికిషన్‌రావు, జలంధర్ పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి సదస్సును జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఏప్రిల్ 04వ తేదిన దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే దేవరకొండ నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ సదస్సును జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యాక్షులు మేకల రాజేందర్‌రెడ్డి ఆదివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో జరిగిన సమావేశంలో పిలుపునిచ్చారు. హమాలీ కార్మికులతో కలిసి ఆయన సదస్సు యొక్క కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ ఈసభలో పాల్గొనాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం లేబర్ కార్డులను రెన్యూవల్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. ఐఎన్‌టీయూసీ కార్మిక కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువశక్తి లాంటి పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విబిజి రాంజీ పేరును కేంద్ర ప్రభుత్వం వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి నారోజు సైదాచారి, నియోజకవర్గ అధ్యక్షుడు కొట్టపాక మురళీకృష్ణ, దుదిమెట్ల యాదగిరి, విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కర్నకంటి జంగాచారి, గడ్డం ఇద్దయ్య, దాసు, బాలకృష్ణ, వెంకటయ్య, చంద్రయ్య, లక్ష్మయ్య, తదితర హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు మున్సిపాలిటి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది తెలిపారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల కోసం నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల శిభిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో వారి సేవలు ఎంతో విలువైనవన్నారు. అందువల్ల వారి ఆరోగ్యం కాపాడడం కూడా మున్సిపాలిటి బాధ్యతగా భావిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మున్సిపాలిటి తరపున మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హన్మంత రెడ్డి, వైస్ చైర్మన్ యండి షఫీఉల్లా, కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, శివప్రసాద్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సేవతోనే మానవ సంబంధాలు బలోపేతం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సామాజిక సేవతో మానవ సంబంధాలు బలపడ్తాయని ఆర్థిక సంబంధాల కంటే సేవతో కూడిన సంబంధాలు ఎంతో సంతోషాన్ని సంతృప్తిని ఇస్తాయని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీషనవీన్ అన్నారు. వాసవి క్లబ్ గ్రేట్ ఐపీసీ శత్రయ పద్మ 63వ జన్మదినాన్ని పురస్కరించుకోని ఆదివారం 500 మంది ఆర్టీసి మహిళా కార్మికులకు చీరలు పంపిణి చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అన్నారు. సేవా దృక్పదంతో చేసిన సేవ మానసిక సంతోషం ఎంతో గొప్పదన్నారు. ధనం అందరి వద్ద ఉంటుందని దాన్ని సమాజ సేవకు ఉపయోగించే గుణం కొందరికే ఉందన్నారు. కార్యక్రమంలో గుంటూరు ఈశ్వరమ్మ, గ్రేటర్ వాసవిక్లబ్ సెక్రటరీ చీదళ్ల శ్రీనివాస్, దేవకి, సరిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వేముల వీరేశం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఉమ్మడి నల్లగొండ జిల్లా ఒలింపిక్‌అసోసియేషన్ అధ్యక్షుడిగానకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా క్రీడా వర్గాలు,ప్రజాప్రతినిధులు, అసోసియేషన్ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు.అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం,శిక్షణా సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసోసియేషన్ సభ్యులంతా సమన్వయంతో పనిచేసి జిల్లాలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు.ఈసమావేశంలోఅసోసియేషన్ సభ్యులు, క్రీడా ప్రతినిధులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ కిట్లు పంపిణి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పవిత్ర రంజాన్ మాసంలో పలు ముస్లీం కుటుంబాలకు జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ రంజాన్ కిట్లను పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరేండ్ల నుంచి ప్రతి ఏడాది ముస్లీం పేద కుటుంబాలకు చేయూతనందిస్తూ సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్న తన మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ పండుగను ఇంటిల్లిపాది భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఇమ్రాన్, అహ్మద్, నబీ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మానం



**ప్రజాపక్షం/గుండాల;** యాద్రాది భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామ సర్పంచ్ కాళి పద్మ వెంకన్న గ్రామపంచాయతీ కార్మికులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆమె తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి ఉత్తమ గ్రామ పంచాయతీగా సీతారంపురం గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు మురళిమోహన్, శేఖర్, సుమతి, లలిత, శ్రీను, కారోబార్ వెంకటేశం, నాగరాజు, నర్సింహా, బుచ్చమ్మ, రేఖ, సోమయ్య, శ్రీశైలం, చందు, పంతులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సెమినార్‌ను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం నాలుగో వర్ధంతి సందర్భంగా ఈనెల 18న విజయ్ కన్వెన్షన్ హాల్లో జరుగు ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం భారత్‌పై ప్రభావం అనే అంశంపై జరుగు సెమినార్‌ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో సెమినార్‌కు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, కోట గోపి, వెల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, నర్సయ్య పాల్గొన్నారు.



## కార్మికులకు సన్మానం

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** దొరకుంట గ్రామ పంచాయితీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పారిశుధ్య కార్మికులను సర్పంచ్ పాలకి సురేష్ అభినందనలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం పారి శుధ్య కార్మికులకు ఆరోగ్య శిభిరం నిర్వహించి పిపిఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, పత్తిపాక వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, కార్మికు లు నాగమ్మ, చంద్రమ్మ, ఉష, జ్ఞానరత్నం, లింగయ్య, కిరణ్ పాల్గొన్నారు.

## కుటుంబాలను ఓదార్చిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని గోపతండ, నేరేడు వాయి, రాముడితండ, గోల్‌తండ, బుర్కచర్ల, మేకలపా టితండ, సిరికొండ, రాఘవాపురం స్టేజీలలోని గ్రామా లలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పలకరించి మనోధైర్యం కల్పించారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటామని ఎవరూ మనోధైర్యం కోల్పోవద్దని ఓదా ర్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్య క్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి పుల్లారావు, నాయకులు మధుసూదన్ రెడ్డి, పులి ఈదయ్య, వెంకటే శ్వర్లు, గణేష్, ఆయా గ్రామాల సర్పంచులు, బిక్కు నాయక్, గోవర్ధన్, ఉప్పయ్య పాల్గొన్నారు.

## అభినందనీయం



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ప్రజలకు వైద్యసేవలు అందించే దావఖానాకు గ్రామస్తులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వస్తువులను వితరణ చేయడం అభి నందనీయమని గ్రామ సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని చీదెళ్ల గ్రామంలో గోపిరెడ్డి మౌనిక దంపతులు తమ దాతృత్వాన్ని చాటు కుంటూ పల్లె దావఖానాకు ఒక ఆఫీస్ బహుకరిం చారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవరం ప్రభాకర్ రెడ్డి, రణ బోతు శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం అమృతారెడ్డి, నలబోలు సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కానుక అందజేత

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని మరిపడిగ గ్రామ సర్పం చ్ గూడెపు కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ముస్లీం, మైనార్టీలకు రంజాన్ కానుకను అందజేయడం జరి గింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, లక్ష్మీ నారాయణ, రామ్మూర్తి, రాజశేఖర్, అశోక్, నాగరాజు, ఉమేష్, కిష్టయ్య, మైసయ్య, జహంగీర్ పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి 732 మంది తరలింపు



**ప్రజాపక్షం/నాంపల్లి:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాతృమూర్తి కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నాంపల్లి మండల ప్రజల కొరకు ఏర్పాటు చేయడం జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలోమండలంలో 32,గ్రామ పంచాయతీల నుండి 732 మంది కంటి పరీక్షలకు వెళ్లారు.242 మంది కంటి ఆపరేషన్‌కు ఎంపిక కాగా,122మందిని ఆపరేషన్ కై హైదరాబాద్ పంపించారు.మరో 120 మందికి ఈనెల 21 22న ఆపరేషన్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ పూల వెంక టయ్య,జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి,పెద్ది రెడ్డి సంజీవరెడ్డి( రాజు),టౌన్ ఉప సర్పంచ్ పాను గంటి నిర్మల వెంకటయ్య గౌడ్,నేతళ్ళ కొండల్ తది తరులు పాల్గొన్నారు.

## లా లో అశోక్ యాదవ్‌కు డాక్టరేట్



**ప్రజాపక్షం/డిండి;** ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థి జేఏసి వ్యవస్థాపకులు మన అశోక్ యాదవ్‌కు ఉస్మానియా యూనివర్సిటి డాక్టరేట్ ప్రకటించడం జరిగింది. తెలంగాణలో భారీ ప్రాజెక్టులకు భూసేకరణ న్యాయపరమైనటువంటి సమస్యలు అనే అంశంపై ప్రిన్సిపల్ అండ్ రిటైర్డ్ సినియర్ ప్రొఫెసర్ డా. ఎస్ బి ద్వారకనాథ్ పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటి అధికారులు తను సమర్పించిన తీసిస్‌తో సంతృప్తి చెందిన అనంతరం మార్చి మొదటి వారంలో డాక్టరేట్ ప్రకటించడం జరిగింది. 2008లో రాష్ట్రస్థాయిలో ఎల్ ఎల్ బి ఐదు సంవత్సరాల కోర్సు ఉస్మానియా యూనివర్సిటి న్యాయ కళాశాలలో పూర్తి చేశారు. తదనంతరం 2014 నుండి 2016 వరకు ప్రత్యామ్నయ పరిష్కార మార్గాలు అనే అంశంపై తన యొక్క ఎల్ఎల్ఎం ను పూర్తి చేసి 2018 నుండి నేటి వరకు తన యొక్క పిహెచ్‌డిని పూర్తి చేయడం జరిగింది. ఈసందర్భంగా అశోక్ యాదవ్ ని ఉస్మానియా యూనివర్సిటిన్యాయ కళాశాల డీన్ అండ్ హెడ్ ప్రొఫెసర్ లాసెట్ కన్వీనర్ డా. విజయలక్ష్మి , కళాశాల ప్రిన్సిపాల్ డా. రాంప్రసాద్, డా. రాధిక, డా. అపర్ణ, డా. అనురాధ, సహచర పరిశోధకులు, విద్యార్థి నాయకులు అభినందనలు తెలిపారు. మన అశోక్ యాదవ్ నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలానికి చెందినటువంటి వ్యక్తి తాను మన ప్రాంతానికి చెందడం గర్వకారణం అని, మన అశోక్ యాదవ్ ప్రస్తుతం తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

## వైభవంగా అజ్జిలాపురంలో శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని అజ్జిలా పురం గ్రామంలోని శ్రీబుగ్గ లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు వైభ వంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా నిర్వ హించిన స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం,రథో త్సవం భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోవింద నామస్మరణల మధ్య స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భవిష్యత్తులో అటవీ శాఖ సమన్వయంతో ప్రకృతి మధ్యలో ఉన్న ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలి పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామ దాసు శ్రీనివాస్,ఆలయ చైర్మన్ ఏడుదొడ్ల వెంకట్ రెడ్డి,డీసీసీబీ అధ్యక్షులు మేకల జగన్ మోహన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు,మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య,మండల నాయకులు,మాజీ సర్పంచ్ దండేటికార్ అనసూయ అంజయ్య పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పరిసరాలు శుభ్రంగా ఉంచుకున్నప్పుడే వార్డు పరిశుభ్రంగా ఉంటుందని 35వ వార్డు కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్ అన్నారు. ఆదివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా నీటి నిల్వలు ఉన్న చోట బ్లీచింగ్ ఫౌడర్ చల్లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డు పరిశుభ్రత ఉన్నప్పుడే రోగాలు రావన్నారు. తడిపొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందించా లన్నారు. చెత్తను డ్రైనేజీ మోరీ, బహిరంగ ప్రదేశా లలో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతారన్నారు. ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వారు పిచ్చి మొక్కలు, కాలువలను, పరిశుభ్రంగా ఉంచుకో వడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తామని మావం తుగా మేము కృషి చేస్తామని స్వచ్ఛందంగా రావడం అభినందనీయమన్నారు. దీనికి సహకరించిన కళా శాల ప్రిన్సిపాల్ డి శ్రీవాణి, అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అధ్యాపకురాలు మమత, అంగన్‌వాడీ టీచర్స్ బంగారు పద్మ, రుద్రమ దేవి, ఆయాలు సంధ్య, ధనమ్మ పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/గుండాల;** ఆశా కార్యకర్తల పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఆశా కార్యకర్తల జేఏసి నాయకురాలు శోభ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ గర్భిణి సర్వే లక్ష్యాలను రద్దుచేసి, ఉద్యోగ వివరా లలో ఉన్న పనులనే చేయించాలని కోరారు. ప్రతి నెల జీతాన్ని నెల మొదటి తేదిన చెల్లించాలని, ఆశా కార్యకర్తలపై పెరుగుతున్న పని భారాన్ని, మానసిక ఒత్తిడిని తగ్గించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాన్ని రూ. 18,500లకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హత కలిగిన ఆశా కార్యకర్త లకు అనుబంధ నర్సు ఉద్యోగాలకు అవకాశం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. అదే విధంగా అసెంబ్లీ సమావేశాలలో ఆశాకార్య కర్తల గురించి అసెంబ్లీలో ప్రస్తవించాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్యను కోరారు.

## పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం



**ప్రజాపక్షం/డిండి;** పెద్దతండా గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక లాపాల అమలులో భాగంగా గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతున్న గ్రామ సిబ్బందిని గ్రామ సర్పంచ్ కాట్రావత్ చిట్టెమ్మ శంకర్‌నాయక్ ఆదివారం ఘనంగా సన్మానించారు. వివిధ రకాల పారిశుధ్య కార్యక్రమాలకు అనునిత్యం గ్రామ సేవకు పాటు పడుతూ గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యంలో నిరంతరం అంకితభావంతో కృషి చేసే గ్రామ పంచాయతీ సిబ్బంది పాత్ర మరు వలేనిదని కొనియాడారు. గ్రామాభివృద్ధి కొరకు గ్రామ ప్రజలు సహ కారం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తహేర్, నాయకులు రమేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/నాంపల్లి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహి స్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు.నాంపల్లి గ్రామ సర్పంచ్ నక్క చంద్రశే ఖర్,వడ్డేపల్లి సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు, మల్లపు రాజుపల్లి సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామా లను పరిశుభ్రంగా ఉంచడంలో గ్రామపంచాయతీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు,జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములుకు ఘన నివాళి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు,ప్రజా పక్షపాతి చెరుకు శ్రీరాములు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం నకిరేకల్‌లో భావోద్వేగాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవాధ్యక్షురాలు విమలక్క పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అణగారిన వర్గాల గొంతుకగా,ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి శ్రీరాములు అని కొనియాడారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనశక్తి నాయకులు పల్స యాదగిరి.జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు చెరుకు సతీష్,కుటుంబ సభ్యులు మరియు పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## పిపిటి కిట్లు అందజేత

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండలంలో నిచందుపట్ల గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ దిగోజు లతా వెంకటాచారి ఆధ్వర్యంలో చెత్తను తొలగించారు.ఈ సందర్భంగా గ్రామానికి సేవలు అందిస్తున్న పంచాయతీ సిబ్బందిని శాలువాలతో సత్కరించి పిపిటి కిట్లు అందజేశారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కత్తుల మధు, గ్రామ శాఖ అధ్యక్షుడు రంగారెడ్డి,ఉపసర్పంచ్ మంజుల,వార్డు సభ్యులు జిల్లా ప్రవీణ్,గంగుల వీరయ్య,కోటగిరి రాధాకృష్ణ,పుట్ట నాగయ్య పాల్గొన్నారు.

## భగత్ సింగ్ వర్ధంతి వాల్ పోస్టర్ విడుదల



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండల కేంద్రంలో (ఎఐవైఎఫ్ ) అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో మార్చ్ 23 భగత్ సింగ్ ,రాజ గురువుదేవ్, సుకదేవు ల 95 వ వర్ధంతి సందర్భంగా గోడ పత్రిక లను ఏ ఐ వై ఎఫ్ అఖిల భారత యువజన సమైక్య మోటకొండూర్ మండల అధ్యక్షులు కార్యదర్శులు బీరకాయల మధు ,గొట్టిపాముల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకులు కొల్లూరు మల్లేష్, జీవికలపల్లి గణేష్, సిద్దుల కుమార స్వామి, వస్పరి బీరయ్య, ఎండి గుంశీ, ఎత్తరి యాద గిరి, ఆనంద్ ,వస్పరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని జాజిరెడ్డి గూడెం జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్‌లో 1995/96 పదవ తరగతి బ్యాచ్ 30 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గురువులకు పాధాభివందనం చేసి మెమోంటోలు అందించ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగారెడ్డి, మోహన్‌రెడ్డి, బిక్షం, సత్తయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న సైదులు



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** వల్లూరి ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వ్యక్తులను గుర్తించి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు నేషనల్ ప్రతిభ నోబెల్ అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వల్లూరి శ్రీనివాస్, ప్రముఖ జ్యోతిష్యులు దైవిజ్ఞశర్మ, చందు ఆంజనేయులు తదితరుల చేతుల మీదుగా ఆయనకు అవార్డు ప్రదానం చేశారు.

## చైతన్యానికి మారుపేరుగా కోదాడ పబ్లిక్ క్లబ్ నిలవాలి



**ప్రజాపక్షం/కోదాడ :** చైతన్యానికి మారుపేరుగా కోదాడ పబ్లిక్ క్లబ్ నిలువాలని పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు పట్టాభిరెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. విజ్ఞానం, వినోదం, ఆనందం అనే లక్ష్యాలతో ఏర్పడ్డ క్లబ్ ఆ లక్ష్యాలను ముందుకు సాగే విధంగా సభ్యులు సహకరించాలన్నారు. క్లబ్ సామాజిక సేవలను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. ఈ సందర్భంగా గత రెండేళ్ల కాలంలో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జమా ఖర్చుల వివరాలను కార్యదర్శి నివేదికలో సభ్యులకు కార్యదర్శి రాంబాబు చదివి వినిపించారు. నూతన పాలక వర్గానికి ఎన్నికల అధికారిగా ఎస్ఆర్‌కె మూర్తి వ్యవహరిస్తూ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేశారు. కాగా అధ్యక్ష కార్యదర్శులతోపాటు పలు పదువులకు పలువురు నామినేషన్లు వేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, చిన్నప రెడ్డి, ఆవుల రామారావు, భారతరెడ్డి, సత్తిబాబు, రామిరెడ్డి, వేనేపల్లి సత్యనారాయణ, వేణుగోపాల రావు తదితరులు పాల్గొన్నారు.

## యోగ ఆసనాలతో సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సి.డి.ఎం.ఏ ఆదేశా ల మేరకు ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఎన్‌జి కళాశాల జంక్షన్ వద్ద నల్లగొండ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో హ్యాపీ సండే ఫన్ డే ప్రోగ్రాంలో బాగంగా వేద మిత్ర,యోగ గురూజీ వారిచే యోగాసనములు, ప్రాణాయామ, సూర్య నమస్కరముల వారి యోగ బృందంచే ఏ విధంగా రోజు సాధన చెయ్యాలో చూపిస్తూ వివరించారు. ఈ సందర్భంగా పిల్లలు యోగ సాధన ప్రదర్శన చేశారు.కార్పొరేటర్ యామ కవిత, అసిస్టెంట్ కమీషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూయోగ ఆసనాలు, ధ్యానము సాధన వ ల్ల మానసి క శారీరక ఆరోగ్యము మెరుగు పర్చే విధంగా తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌసర్,పెరిక.స్వాతి,కేసాని వేణుగోపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పట్టణ ప్రముఖులు, వాకర్స్,టీఎంసీ సిఓలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## దీక్షా శిబిరం స్థల పరిశీలన



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని పడకలుగా మార్చి,బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో జరిగే నిరవదిక నిరాహార దీక్షలో మండల పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు.సోమవారం నుండి నిర్వహించే నిరవధిక నిరాహార దీక్షల స్థలాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిసర ప్రాంతంలో అనేకమంది పేదలకు వైద్యం అందించిన ప్రభుత్వ ఆసుపత్రి నేడు దుర్భర పరిస్థితిలో కనీస సౌకర్యాలు లేకుండా వెలవెలబోతుందని పాలకుల చిన్నచూపుకు నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి,బోయిని ఆనంద్,కందుల హనుమంతు, గొరిగెసోములు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ , చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 135వ ఉచిత వైద్య శిబిరం కామినేని హాస్పిటల్ ఎల్ బి నగర్ సంయుక్త ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంను భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు మున్సిపల్ సిబ్బందికి బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి డాక్టర్ సలహా మేరకు వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి సహకరించిన కామినేని హాస్పిటల్ డాక్టర్లకు ,వారి బృందానికి అదేవిధంగా శ్రీ ఆర్కే హాస్పిటల్ సిబ్బంది మరియు కంపెనీ పర్యవేక్షించిన హాస్పిటల్ ఇంచార్జ్ ఎంపల్లి కొండల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వివాహ వేడుకల్లో విక్రమ్

**ప్రజాపక్షం/రామన్నపేట :** లింగారెడ్డి గూడెం ఎంఎస్ గార్డెన్స్ లో బిఆర్ఎస్ నాయకులు ఎర్రం జయ శ్రీనివాస్ ల కుమార్తె శిరీష సాయి కుమార్ యాదవ్ ల వివాహ వేడుకల్లో ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## కల్లూరి పరామర్శ



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** తుర్కపల్లి మండల కేంద్రం,గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదిమూలం అంజయ్య ఇటీవల మరణించారు.ఈ నేపథ్యంలో ఆదివారం నాడు బిఆరెస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్ర రెడ్డి మృతుడు అంజయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేసి,వారి కుటుంబ సభ్యులు,జర్నలిస్ట్ ఆదిమూలం శ్రీనివాస్‌ను పరామర్శించారు.



## గ్రామ పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండలంలోని తూటిపేట తండా,గాత్ తండా గ్రామపంచాయతీలలో పరిశుభ్రతే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని సర్పంచ్ మెగావత్ మన్ని బాష్యా నాయక్ తెలిపారు.గ్రామాల అభివృద్ధి కోసం పాలకవర్గం కట్టుబడి పనిచేస్తోందని ఆయన అన్నారు.ఆదివారం గ్రామంలో పొలాలకు వెళ్లే బాటలో కంపచెట్లు అధికంగా పెరిగి రైతులు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు పాలకవర్గానికి తెలియజేయగా,వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ఇబ్బంది కలగకుండా జెసిబి ద్వారా కంపచెట్లను తొలగించే కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెగావత్ సీతారాం నాయక్, పాలకవర్గ సభ్యులు ఆంగోతు ముని,ఆంగోతు కంసెల్లి కీమా నాయక్,మెగావత్ శ్రీరాములు పాల్గొన్నారు.

## రామన్నపేటను నియోజకవర్గంగా సాధించుకుందాం

**ప్రజాపక్షం/రామన్నపేట :** 1952 నుండి 2008 వరకు రామన్నపేట నియోజకవర్గంగా కొనసాగిందని,డీలిమిటేషన్లో నకరేకల్ లో కలపడం జరిగిందని పునర్విభజనలో భాగంగా రామన్నపేట నియోజకవర్గంగా ఏర్పడే అవకాశం ఉందని ఉద్యమకారులు రెబ్బాస్ రాములు ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనందరం కలిసి మన మండలం తరపున అన్ని గ్రామాల నుండి తరలి పోరాడి నియోజకవర్గాన్ని సాధించుకుందామని, నియోజకవర్గ సాధన పార్టీలకు సంబంధించినది,వ్యక్తులకు సంబంధించినది కాదని,మన మండల అభివృద్ధి కోసం ముందుకు వెళదామన్నారు. ప్రతి ఒక్కరం పాల్గొని రామన్నపేట నియోజకవర్గాన్ని సాధించుకుందామని, అన్ని రకాల ఆఫీసులు,సౌకర్యాలు కలిగిన మండలం మనది.అందరూ ఆహ్వానితులే కదలిరండి.రామన్నపేట ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని,రామన్నపేట హాస్పిటల్ ను 100 పడకల ఆసుపత్రిగా మార్చి అన్ని రకాల డాక్టర్లను అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** ఒక గ్రామం ఎంత పరిశుభ్రంగా ఉంది, ఆ ఊరు స్థితిపరిస్థితి ఎలా ఉందో గ్రామంలో పర్యటిస్తే కనిపించే వాతావరణానికి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులే కారణమని,వారికి ఎంత గౌరవించిన తక్కువేనని ఆ గ్రామ సర్పంచ్ పారిశుధ్య కార్మికుల పాదాలకు నమస్కరించి,శాలువాలతో గౌరవించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు సానిటరీ కిట్ అందించారు.హెల్త్ చెకప్ చేయించి నిత్యావసర సరుకులు అందచేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు దానబోయిన నవీన్, నాయకులు దానబోయిన పోషయ్య ఏ ఎన్ ఎం భాగ్య,వి ఏ ఓ ఉమారాణి, ఫీల్ అసిస్టెంట్ స్వాతి స్వామి గౌడ్ పాల్గొన్నారు.

**కొండాపూర్ లో ప్రజాపాలన పారిశుధ్య ప్రగతి ప్రణాళిక**

మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 10వ రోజులో భాగంగా పారిశుధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ శివరాత్రి లావణ్య, ఉప సర్పంచ్ గోనె జహంగిర్ లు,గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి కార్మికులను శాలువాలతో సన్మానించి,ఆర్థిక సహా యం అందించారు.ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు బండారు స్వప్న ,గోధుమకుంట మధు ,కొండా పద్మ,కొండా పాండు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

